# ప్రభాత సమాచారం

https: epaper. prabhathasamacharam.com

ఆదిలాబాద్ Digital Edition

మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్

■ గురువారం | 1 మే 2025 | ■ 8 పేజీలు




## బసవేశ్వరుడి అడుగుజాడల్లో నడవాలి

4



■ ప్రభాత సమాచారం, ప్రతినిధి

ఆదిలాబాద్ జిల్లాలో పదో తరగతి ఫలితాల్లోనూ బాలికలదే హవా కొనసాగింది. రాష్ట్ర స్థాయిలో ఆదిలాబాద్ జిల్లా స్థానం ఈ సంవత్సరం మెరుగుపడింది. జిల్లాలో 9,767 మంది ఉత్తీర్ణత సాధించారు. రాష్ట్ర వ్యాప్తంగా పదో తరగతి పబ్లిక్ పరీక్షల ఫలితాలు బుధవారం విడుదయ్యాయి. ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా 10,050 విద్యార్థులు పరీక్షలు రాయగా 9,767 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. గత సంవత్సరం ఫలితాలలో ఆదిలాబాద్ జిల్లా రాష్ట్ర స్థాయిలో 17వ స్థానంలో ఉండగా ఈ ఏడాది తొమ్మిదో స్థానం సాధించింది. నిర్మల్ జిల్లా 15వ స్థానంలో నిలవగా, మంచిర్యాల జిల్లాలో ఫలితాలు మెరుగుపడ్డాయి.. రాష్ట్ర స్థాయిలో 17వ స్థానంలో నిలించింది.. కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లాలో ఈయేడాది కూడా ఆశించిన ఫలితాలు రాలేదు.. రాష్ట్ర స్థాయిలో జిల్లా 32వ స్థానానికి పడిపోయింది. ప్రభుత్వ పాఠశాలల్లో వందకు వంద శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి అబ్బురపరిచారు.

6లో



- మెరుగుపడిన ఆదిలాబాద్ జిల్లా
- రాష్ట్ర స్థాయిలో 9వ స్థానం
- జిల్లాలో 9,767 మంది ఉత్తీర్ణత
- మంచిర్యాలలో మెరుగైన ఫలితాలు
- ప్రభుత్వ పాఠశాలల్లో వందశాతం ఉత్తీర్ణత
- 96.54శాతం ఉత్తీర్ణత
- రాష్ట్ర స్థాయిలో 17వ స్థానం
- నిర్మల్ జిల్లాలో 96.70శాతం ఉత్తీర్ణత
- రాష్ట్ర స్థాయిలో 15వ స్థానం
- వెనుకబడ్డ కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా
- రాష్ట్ర స్థాయిలో 32వ స్థానం..

# టెన్త్ ఫలితాల్లోనూ బాలికలదే హవా



8



## ఆపరేషన్ ఛబుత్ర అమలు

- అర్ధరాత్రి అనవసరంగా తిరిగితే చర్యలు
- 100 మంది యువకులకు కౌన్సెలింగ్
- తల్లిదండ్రులకు అప్పగింత
- ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

ఆదిలాబాద్ జిల్లాలో ఆపరేషన్ చబుత్రను అమలు చేస్తున్నామని, అర్ధరాత్రి పట్టణంలో అనవసరంగా, కారణం లేకుండా తిరిగే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఎస్పీ అఖిల్ మహాజన్ హెచ్చరించారు. పట్టణంలో రాత్రి ఆపరేషన్ ఛబుత్ర నిర్వహించి 11:30 తర్వాత అనవసరంగా తిరుగుతున్న వంద మంది యువకులకు కౌనెల్సింగ్ ఇచ్చినట్లు తెలిపారు.

## మిల్లర్లు ధాన్యం త్వరగా అన్లోడింగ్ చేసుకోవాలి

వరి ధాన్యంకు కేటాయించబడిన రైస్ మిల్లుల యజమాన్యాలు త్వరగా అన్లోడింగ్ చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం మండలంలో యాసంగికి సంబంధించిన వరి ధాన్యం కేటాయించబడిన రైస్ మిల్లులను అదనపు కలెక్టర్ మోతిలాల్‌తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు.



## భూభారతి సదస్సులు విజయవంతం

5



- నూతన చట్టంతో భూ సమస్యలకు సత్వర పరిష్కారం లభిస్తుంది..
- ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా
- ముగిసిన అవగాహనా సదస్సులు

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి నూతన ఆర్ఎఆర్ చట్టం-2025 అవగాహనా సదస్సులు ఆదిలాబాద్ జిల్లాలో విజయవంతమయ్యాయి. బుధవారం చివరి రోజు ఆదిలాబాద్ జిల్లా బేల, జైనథ్ మండల కేంద్రంలో నిర్వహించగా ఈ సదస్సులకు కలెక్టర్ రాజార్షి షా, అదనపు కలెక్టర్ శ్యామల దేవి, రెవెన్యూ అధికారులు, ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ పాల్గొన్నారు.



## హక్కుల పోరుకు నెత్తుటి తిలకం మేడే

- నాడు ఎనిమిదిమంది కార్మికుల రక్తతర్పణతో 8గంటల పని విధానం
- నేడు లేబర్ కోడ్‌ల రద్దు నినాదంతో..

"పోరాడి సాధించుకున్న హక్కులు, సంక్షేమ పథకాలు ఒక్కొక్కటిగా కనుమరుగు అవుతున్నాయి.రక్తం చిందించి సాధించిన కార్మికచట్టాలు కళ్లెదుటే ఆవిరవుతున్నాయి. కొత్తహక్కులు, నూ తన సంక్షేమ పథకాలు సాధించడం మాటేమోకానీ ఉన్న హక్కులు,సౌకర్యాలను కాపాడుకోవాలి" అంటూ కార్మికవర్గం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల బిగిపిడికిలి నుంచి హక్కుల రక్షణ కోసం మేడే రోజున ప్రతినబూనుతోంది. శ్రామికవర్గ హక్కుల దినంగా యావత్తు ప్రపంచ కార్మికవర్గం నేడు మేడేను జరుపుకొంటోంది.




## భూభారతి చట్టం ద్వారా సులభంగా
# భూ సమస్యలు పరిష్కారం

### నూతన రెవెన్యూ చట్టంలో అందరూ భాగస్వాములు కావాలి - కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల, ఏప్రిల్ 30 (ప్రభాత సమాచారం)**
ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూభారతి నూతన ఆర్.ఓ.ఆర్. చట్టంను ఇందులో పొందుపరిచిన అంశాలను రైతులు తెలుసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని మైనారిటీ ఫంక్షన్ హాల్‌లో భూభారతి నూతన ఆర్.ఓ.ఆర్. చట్టంపై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, మంచిర్యాల ఆర్‌డిఓ శ్రీనివాస రావు, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు అనిత, తహసీల్దార్ రఫతుల్లాలతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి నూతన ఆర్.ఓ.ఆర్. చట్టం ద్వారా రైతులకు భూమిపై హక్కు, రికార్డులలో తప్పుల సవరణకు అవకాశం కల్పించడం జరిగిందని, రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ చేసే ముందు భూముల పూర్తి వివరాలతో సర్వే చేసి, మ్యాప్ తయారు చేయడం జరుగుతుందని, పెండింగ్ సాదా బైనామా దరఖాస్తులను పరిష్కరించడం జరుగుతుందని, వారసత్వంగా వచ్చిన భూములకు విరాసత్ చేసే ముందు సమగ్ర విచారణ జరిపి పట్టా చేయడం జరుగుతుందని తెలిపారు. భూమి హక్కులు ఏ విధంగా సంక్రమించినా ముటేషన్ చేసి రికార్డులో నమోదు చేయడం జరుగుతుందని, పాసు పుస్తకాలలో భూమి పటం నమోదు చేయడం జరుగుతుందని, భూ సమస్యల పరిష్కారానికి 2 అంచెల అప్పీల్ వ్యవస్థ ఏర్పాటు చేయడం జరిగిందని, భూధార్ కార్డుల జారీ, ఇంటి స్థలాలకు, ఆబాది, వ్యవసాయేతర భూములకు హక్కుల రికార్డు, రైతులకు ఉచిత న్యాయ సహాయం, గ్రామ రెవెన్యూ రికార్డుల నిర్వహణతో పాటు మోసపూరితంగా హక్కుల రికార్డులు మార్చి ప్రభుత్వ, భూదాన్, అసైన్డ్, దేవాదాయ, వక్ఫ్ భూములకు పట్టాలు పొందితే రద్దు చేసే అవకాశం వంటి అంశాలను పొందు పర్చడం జరిగిందని తెలిపారు. భూభారతి నూతన ఆర్.ఓ.ఆర్. చట్టంపై రైతులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఒక మండలాన్ని ఎంపిక చేసి మండలంలోని అన్ని రకాల సమస్యలను తెలుసుకొని జూన్ 2వ తేదీ వరకు పరిష్కరించడం జరుగుతుందని, సంబంధిత పూర్తి వివరాలతో ప్రభుత్వానికి నివేదిక అందించడం జరుగుతుందని,మిగిలిన మండలాలలోని సమస్యలను గుర్తించి ఆగస్టు 15వ తేదీ లోగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. గ్రామాలలో నెలకొన్న సమస్యలపై దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని, గ్రామ స్థాయిలోని సమస్యలపై పూర్తి స్థాయిలో దృష్టిని కేంద్రీకరించి పరిష్కరించే దిశగా చర్యలు చేపడతామన్నారు. రైతు ప్రయోజనం దిశగా పూర్తి స్థాయిలో అమలు చేసేందుకు నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.





### కొనుగోలు కేంద్రాల్లో
## తరుగు పేరుతో దోపిడీ
### ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు

**లక్షెట్టిపేట, ఏప్రిల్ 30 (ప్రభాత సమాచారం)**
రైతులను తరుగు పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తోంది అని మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు అన్నారు. బుధవారం మండలంలోని గుల్లకోట గ్రామంలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ఏలాంటి కట్టింగ్ లేకుండా వరి ధాన్యం కొనుగోలు చేస్తున్నామని చెబుతున్నప్పటికీ, కొనుగోలు కేంద్రంలో మాత్రం ప్రతి 40 కేజీల బస్తకు రెండు కేజీలు అదనంగా కాంటా వేసి రైతులు కష్టపడి పండించిన ధాన్యాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం దోచుకుంటుందని అన్నారు. దీనిపై ప్రభుత్వం వెంటనే స్పందించి ఏలాంటి కటింగు లేకుండా, ఏలాంటి షరతులు లేకుండా రైతుల దగ్గర నుంచి మరి ధాన్యం కొనుగోలు చేసి రైతులకు అండగా ఉండాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ మాజీ చైర్మన్ తిప్పని లింగయ్య, గుల్లకోట మాజీ సర్పంచ్ గొల్ల రవీందర్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## అభ్యుదయవాది బసవేశ్వర మహరాజ్

**నిర్మల్, ఏప్రిల్ 30 (ప్రభాత సమాచారం)**
జిల్లా కలెక్టరేట్‌లో బుధవారం బసవేశ్వర జయంతి వేడుకలు అధికారికంగా ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, అధికారులు బసవేశ్వర మహరాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, బసవేశ్వర మహారాజ్ నాటి కాలంలోనే సమాజంలో అసమానతలను తొలగించి సమానత్వాన్ని నెలకొల్పేందుకు నిరంతరం కృషి చేశారన్నారు. మహిళల హక్కుల కోసం పోరాడిన విప్లవాత్మక నాయకుడుగా ఆయనను కొనియాడారు. ప్రతి ఒక్కరూ బసవేశ్వర ఆలోచనలు, విలువలను అనుసరించాలని ఆయన



సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ అధికారి శ్రీనివాస్, సీపీఓ జీవరత్నం, ఎస్సి కార్పొరేషన్ ఈ డి శంకర్, పరిశ్రమల మేనేజర్ నరసింహారెడ్డి, అధికారులు, వీరశైవ లింగాయత్ ప్రతినిధులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కిసాన్ సేవా సమితి సేవలు అభినందనీయం



### ఎమ్మెల్యే రామారావు పటేల్

**ముథోల్, ఏప్రిల్ 30 (ప్రభాత సమాచారం)**
కిసాన్ సేవా సమితి సేవలు అభినందనీయమని ఎమ్మెల్యే రామారావు పటేల్ అన్నారు. బుధవారం పట్టణంలోని కిసాన్ గల్లీలో కిసాన్ సేవాసమితి ఆధ్వర్యంలో అంబలి పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఎండలో పనుల నిమిత్తం వెళ్లే పాదాచారులు, ప్రయాణికులు అంబలి తాగి చల్లబడాలన్నారు. ఈ కమిటీ సేవా కార్యక్రమాలు మరిన్ని చేపట్టాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా గల్లీ ప్రముఖులు పలు సమస్యలు విన్నవించగా అయ్యప్ప ఆలయానికి వెళ్లడానికి సీసీ రోడ్డు, డ్రైనేజీ నిర్మాణానికి 25 లక్షలు, గట్టు మైసమ్మ ఆలయం మెట్ల నిర్మాణం, సీసీ డ్రైనే జీ, షెడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. అదే విధంగా వ్య వసాయ పొలాలకు రోడ్ల నిర్మాణం కోసం ని ధులు మంజూరు చేస్తానన్నారు. మున్నూరు కాపు కల్యాణ మండపం నిర్మాణానికి నిధులు ఇస్తానని, పను లు ప్రారంభించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ గంగాధర్, కిసాన్ సేవా సమితి అధ్యక్షులు సాయి నాథ్, బీజేపీ పట్టణ అధ్యక్షులు మల్లేష్, నాయకులు రవి, దత్తాత్రి, రాజలింగు, నగేష్, హిందూ ఉత్సవ సమితి అధ్యక్షులు కాశీనాథ్ తదితరులు పాల్గొన్నారు.




### యాసంగి ధాన్యం కొనుగోలు
## వేగవంతం చేయాలి

**మంచిర్యాల, ఏప్రిల్ 30 (ప్రభాత సమాచారం)**
యాసంగి ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కమిషనర్ డి.ఎస్. చౌహాన్ తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, అధికారులతో యాసంగి ధాన్యం కొనుగోలు, మిల్లులు, గోదాములకు తరలింపు, కొనుగోలు కేంద్రాల్లో సౌకర్యాలు, అకాల వర్షాలు, ఎండ తీవ్రత దృష్ట్యా తీసుకోవలసిన జాగ్రత్తలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి మాట్లాడుతూ యాసంగి 2024- 25 వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని, ఇందు కొరకు ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా త్రాగునీరు, నీడ, ఓ.ఆర్.ఎస్, గోనె సంచులు, టార్పాలిన్లు ఇతర మౌలిక సదుపాయాలు కల్పించాలని తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని ట్యాగింగ్ చేయబడిన మిల్లులకు వెంటనే తరలించాలని, అకాల వర్షాలు, వడగాలులపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, సి.ఎం.ఆర్ డిఫాల్టర్ రైస్ మిల్లులపై చర్యలకు ఉపక్రమించాలన్నారు. జిల్లాలోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతు సంక్షేమం లో భాగంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించడం జరిగిందని,కొనుగోలు కేంద్రాల్లో టార్పాలిన్లు, గోనె సంచులు అవసరం మేరకు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. కొనుగోలు కేంద్రంలో రైతుల సౌకర్యార్థం తాగునీరు, ఓ ఆర్ ఎస్, అవసరమైన మందులు అందుబాటులో ఉంచడం జరిగిందని తెలిపారు. అకాల వర్షాలు, వడగాలుల పట్ల తగు చర్యలు తీసుకుంటున్నామని, బ్యాంకు గ్యారంటీ సమర్పించిన మిల్లులకు ధాన్యం పంపించడం జరుగుతుందని తెలిపారు. గత సీజన్ సిఎంఆర్ బియ్యం అందించని మిల్లులపై సమీక్షిస్తామని తెలిపారు. కార్యక్రమంలో పౌరసరఫరాల శాఖ అధికారులు పాల్గొన్నారు.

## ఎస్ఎస్సీలో విట్లాపూర్ ఉన్నత పాఠశాల విద్యార్థుల ప్రభంజనం



### మండల టాపర్‌గా విద్యార్థిని గిరిజ

**నారాయణపేట, ఏప్రిల్ 30 (ప్రభాత సమాచారం)**
నారాయణపేట జిల్లా దామరదిగ్గ మండలం విట్లాపూర్ జిల్లా పరిషత్ విద్యార్థులు బుధవారం విడుదలైన పదవ తరగతి పరీక్షల్లో అద్భుత ఫలితాలు సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఆశన్న మాట్లాడుతూ విద్యార్థుల మార్కుల వివరాలను వెల్లడించారు. జిల్లాలో దామరగిద్ద మండలంలో మొదటి స్థానంలో నిలవడం అభినందనీయమన్నారు. పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో వందకు వందశాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఆయన పేర్కొన్నారు. ఆర్.గిరిజ 550 మార్కులతో మండల టాపర్‌గా నిలిచిందన్నారు. వైష్ణవి 522, శ్రీకాంత్ 513 మార్కులు సాధించినట్లుగా తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని అత్యుత్తమ విద్యను అందించడం వల్లే ఈఫలితాలు సాధ్యం అయ్యాయన్నారు. ఈ సందర్భంగా అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థుల తల్లిదండ్రులను, విద్యార్థులను ప్రిన్సిపాల్ అభినందించారు.

**ఎస్ఎస్సీ ఫలితాల్లో మండల టాపర్‌గా గిరిజ...**
విట్లాపూర్ జిల్లా పరిషత్ పాఠశాలకు చెందిన విద్యార్థిని గిరిజ పదవ తరగతి ఫలితాల్లో 600 మార్కులకు గాను 550 మార్కులు సాధించి ప్రభుత్వ పాఠశాలల మండల టాపర్‌గా నిలిచింది. అత్యధిక మార్కులతో తమ ప్రతిభను చాటి మండల టాపర్‌గా నిలిచిన గిరిజను ఈ సందర్భంగా పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు అభినందించారు. ఈ సందర్భంగా గిరిజ మాట్లాడుతూ పాఠశాలలో ఉపాధ్యాయులు ఇచ్చిన సలహాలు, సూచనలతో కష్టపడి చదివి మండల టాపర్‌గా నిలవడం సంతోషంగా ఉందన్నారు. ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రుల ప్రోత్సాహం ఎంతో ఉందన్నారు.



### ప్రభుత్వ ఉద్యోగి జీవితంలో
## పదవీ విరమణ తప్పనిసరి

**మంచిర్యాల, ఏప్రిల్ 30 (ప్రభాత సమాచారం)**
ప్రజలతో మమేకమై సేవలు అందించే ప్రతి ప్రభుత్వ ఉద్యోగి జీవితంలో పదవీ విరమణ తప్పనిసరి అని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ వీడ్కోలు సమావేశంలో రెవెన్యూ శాఖలో సుదీర్ఘ కాలం పాటు పనిచేసి పదవీ విరమణ పొందుతున్న సందర్భంగా తహసీల్దార్ సంగోజు విజయానందం, ఆఫీస్ సబార్డినేట్ కాసావార్ లక్ష్మణ్ లను జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ తో కలిసి శాలువా, పూలమాలతో సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విధులలో శ్రద్ధ, నిబద్ధతతో సేవలు అందించడం అభినందనీయమని, ప్రతి ప్రభుత్వ ఉద్యోగి జీవితంలో పదవి విరమణ తప్పనిసరి అని, పదవీ విరమణ పొందిన అనంతరం శేష జీవితాన్ని ఆయురారోగ్యాలతో, కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

### ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని
## సద్వినియోగం చేసుకోవాలి



**ముథోల్, ఏప్రిల్ 30 (ప్రభాత సమాచారం)**
వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ను సద్వినియోగం చేసుకోవాలని సింగల్ విండో చైర్మన్ తీగల వెంకటేష్ గౌడ్ అన్నారు. నియోజకవర్గ కేంద్రంలోని ముథోల్ నయాబాది విట్టోలి గ్రామాలలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. రైతులకు గిట్టుబాటు ధర కలిగించాలని లక్ష్యంతో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. దళారులను నమ్మి మోసపోవద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ డైరెక్టర్ ధర్మపురి సుదర్శన్, నాయకులు తాటివార్ రమేష్,వరగంటి జీవన్, రూక్మాజి, ఉమేష్, అశోక్, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

### ధ్రువపత్రాల కోసం
## దళారులను ఆశ్రయించొద్దు

**మందమర్రి, ఏప్రిల్ 30 (ప్రభాత సమాచారం)**
మండలంలోని ప్రజలు విద్యార్థులు యువకులు వివిధ పథకాల కోసం అవసరమైన కులం నివాసం ఆదాయం వంటి ధ్రువపత్రాల కోసం దళారులను ఆశ్రయించి మోసపోవద్దని మండల తహసీల్దార్ సతీష్ కుమార్ సూచించారు. ధ్రువపత్రాల కోసం అవసరమైన పత్రాలను జత పరచి మీసేవ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని ప్రభుత్వ నిబంధనల ప్రకారం నిర్ణీత సమయం లోపల దరఖాసుదారులకు ధ్రువపత్రాలు అందజేయడం జరుగుతుందన్నారు. ధ్రువపత్రాలు అత్యవసరం అయిన వారు నేరుగా తహశీల్దార్ కార్యాలయంలో సంప్రదిస్తే దరఖాస్తును పరిశీలించి వెంటనే ధ్రువపత్రాలు అందించడం జరుగుతుందన్నారు. మండల ప్రజలు దళారులను నమ్మి విలువైన సమయాన్ని ఆర్థికంగా నష్టపోవద్దని ఆయన కోరారు. దళారులు ధ్రువపత్రాలు ఇప్పిస్తామని మాయమాటలు చెబితే నమ్మి మోసపోవద్దన్నారు.

# రైస్ మిల్లర్లు త్వరితగతిన ధాన్యం ఆన్‌లోడింగ్ చేయాలి

### మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**లక్షెట్టిపేట, ఏప్రిల్ 30 (ప్రభాత సమాచారం)**
వరి ధాన్యంకు కేటాయించబడిన రైస్ మిల్లుల యజమాన్యాలు త్వరితగతిన అన్లోడింగ్ చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం మండలంలో యాసంగికి సంబంధించిన వరి ధాన్యం కేటాయించబడిన రైస్ మిల్లులను జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్‌తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ... ప్రభుత్వం ద్వారా నిబంధనల మేరకు నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేసి ట్యాగింగ్ చేయబడిన రైస్ మిల్లులకు తరలించడం జరుగుతుందన్నారు. ట్యాగింగ్ చేయబడిన రైస్ మిల్లుల యాజమాన్యాలు ఆలస్యం చేయకుండా ఎక్కువ మంది హమాలీలను నియమించుకొని త్వరితగతిన కేటాయించబడిన ధాన్యాన్ని అన్లోడింగ్ చేసుకోవాలని తెలిపారు. రైతులు కల్లాలలో ధాన్యాన్ని ఆరబెట్టి తప్ప, తాలు, మట్టి గడ్డలు లేకుండా నిబంధన ప్రకారం పరిశీలించుకుని నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చేలా అవగాహన కల్పించడం జరిగిందన్నారు. బ్యాంకు గ్యారంటీ ఇచ్చిన వారికి, సిఎంఆర్ డెలివరీ సకాలంలో చేసిన రైస్ మిల్లులకు మాత్రమే ధాన్యం కేటాయించడం జరుగుతుందని తెలిపారు. గన్నీ సంచుల నిర్వహణ పక్కదారి పట్టకుండా జాగ్రత్త వ్యవహరించాలని తెలిపారు. కార్యక్రమంలో లక్షెట్టిపేట తహసీల్దార్ దిలీప్ కుమార్, రైస్ మిల్లుల యాజమాన్యాలు, అధికారులు పాల్గొన్నారు.

# సమ్మర్ క్యాంప్‌లను సద్వినియోగం చేసుకోవాలి

### ఆదిలాబాద్ డీఈఓ శ్రీనివాస్ రెడ్డి




**ఆదిలాబాద్, ఏప్రిల్ 30 (ప్రభాత సమాచారం)**
ఉచిత సైన్స్ వేసవి శిక్షణ శిబిరాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని డీఈఓ శ్రీనివాస్ రెడ్డి సూచించారు. స్థానిక డైట్ కాలేజ్ లో జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మే 6వ తేదీ వరకు నిర్వహించే ఉచిత వేసవి శిక్షణ శిబిరాన్ని డీఈఓ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా డీఈఓ మాట్లాడుతూ... ప్రతి విద్యార్థి తప్పకుండా ఈ శిబిరాలను వినియోగించుకొని విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. ఈ శిక్షణలో ఫన్ మాథ్స్, ఫన్ సైన్స్, మిరాకిల్ ఎక్స్పోజర్, ఒరిగామి, డ్రాయింగ్, గుడ్ హ్యాండ్ రైటింగ్ లపై శిక్షణ ఇవ్వడం జరుగుతుందని సభ అధ్యక్షులు సంజీవ్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో డైట్ వైస్ ప్రిన్సిపల్ కిరణ్, గోవర్ధన్, మాథ్స్ ఫోరం అధ్యక్షులు దిలీప్ రెడ్డి, ఆవుల మహేందర్, వేదిక రాష్ట్ర కార్యదర్శి నూతుల రవీందర్, ప్రధాన కార్యదర్శి ఉషన్న, శ్రీధర్ బాబు, సంతోష్ కుమార్, ప్రేమ్ కుమార్ గంగన్న, మెస్రం రాజు తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలి



**మంచిర్యాల, ఏప్రిల్ 30 (ప్రభాత సమాచారం)**
రైతులు నాణ్యమైన ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ అన్నారు. యాసంగి 2024-25 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు రైతులు ఎలాంటి తప్ప, తాలు,మట్టి గడ్డలు లేని నాణ్యమైన ధాన్యాన్ని తీసుకురావాలని, ఇందు కొరకు కొనుగోలు కేంద్రాల వద్ద అందుబాటులో ఉన్న ప్యాడి క్లీనర్స్, తేమ పరికరాలు, హస్క్ రిమూవర్ తదితర వాటిని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు కొరకు నేటికీ 332 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి, 138 కేంద్రాల ద్వారా 24603 టన్నుల ధాన్యం 2724 రైతుల వద్ద నుండి కొనుగోలు చేసి, 8.47 కోట్ల రూపాయలు చెల్లింపు చేయడం జరిగిందని తెలిపారు. వేసవి దృష్ట్యా కొనుగోలు కేంద్రాల వద్ద నీడ, తాగునీరు, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచడం జరిగిందని తెలిపారు.

# ఉపాధ్యాయ వృత్తి సమాజానికి మేలు చేసేది



**నిర్మల్, ఏప్రిల్ 30 (ప్రభాత సమాచారం)**
అన్ని ఉద్యోగాల కంటే ఉపాధ్యాయ ఉద్యోగం ఎంతో గొప్పదని ఈ వృత్తి ద్వారా సమాజంలో ప్రతి ఒక్కరిని విజ్ఞానవంతులుగా చేసే అవకాశం లభిస్తుందని జిల్లా విద్యాశాఖ అధికారి రామా రావు అన్నారు. బుధవారం నిర్మల్ జిల్లాలోని విద్యాశాఖలో పని చేస్తూ పదవీ విరమణ పొందుతున్న పలు ఉపాధ్యాయులను సన్మానం చేసి వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. విద్యా శాఖలో పనిచేసి పదవీ విరమణ పొందుతున్నప్పటికీ రాబోయే కాలంలో విద్యాభివృద్ధికి వారు కృషి చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు మోదరన్ పరమేశ్వర్ నరసయ్య వినోద్ కుమార్ వివిధ సంఘాల నాయకులు రాజేష్ నాయక్ వినోద్ కుమార్ భూమన్న యాదవ్ రమణారావు నరేంద్రబాబు షబ్బీర్ అలీ తదితరులు ఉన్నారు.



### మేడే వేడుకలు
## ఘనంగా నిర్వహించాలి

**మందమర్రి, ఏప్రిల్ 30 (ప్రభాత సమాచారం)**
ప్రపంచ కార్మిక దినోత్సవం 139వ మేడేను సింగరేణిలో ఘనంగా నిర్వహించాలని సభలు సమావేశాలు నిర్వహించి మేడే యొక్క ప్రాముఖ్యతను నూతన ఉద్యోగులకు వివరించాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ అన్నారు. పట్టణంలోని యూనియన్ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలు, కార్మిక చట్టాల సవరణలు ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. 44 కార్మిక చట్టాలను 4 కోడ్‌లుగా మార్చడాన్ని ఆయన తీవ్రంగా వ్యతిరేకించారు. కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, ప్రభుత్వ రంగ సంస్థలు ప్రభుత్వ అధీనంలో ఉండాలని ఆయన స్పష్టం చేశారు. సింగరేణిలో నూతన బొగ్గు గనులు ఏర్పాటు చేయాలని తెలంగాణలోని బొగ్గు గనులు వేలం పాటలతో సంబంధం లేకుండా సింగరేణికి కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ ముష్కే సమ్మయ్య, బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్య నారాయణ వైస్ ప్రెసిడెంట్ భీమనాధుని సుదర్శన్, జాయింట్ సెక్రెటరీ కంది శ్రీనివాస్, బాణయ్య, మైనింగ్ స్టాఫ్ నాయకులు సత్యనారాయణ, ములకలపల్లి వెంకటేశ్వర్లు, ఆంటోని దినేష్, ఎగ్గేటి రాజేశ్వరరావు, ఫిట్ కార్యదర్శులు గాండ్ల సంపత్, శర్మ, సంజీవ్ కుమార్, ఓదెలు, పారుపల్లి రాజేశం, గుమ్మడి సంపత్‌లు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

**ఇంద్రవెల్లి, ఏప్రిల్ 30 (ప్రభాత సమాచారం)**
ఇంద్రవెల్లి మండలంలో రోడ్డు ప్రమాదం జరిగింది. ధనోర గ్రామం వద్ద రహదారిపై బుధవారం ఎదురెదురుగా వస్తున్న రెండు బైక్ లు ఢీకొన్నాయి. ఈ ఘటనలో శివరాజ్ పాటిల్ కాలు విరిగిపోగా, స్వరాజ్ అనే వ్యక్తికి గాయాలయ్యాయి. వెంటనే క్షతగాత్రులను 108 అంబులెన్స్‌లో రిమ్స్‌కు తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# బసవేశ్వరుడి అడుగుజాడల్లో నడవాలి

**కుల వివక్షతను రూపుమాపడానికి కృషి చేసిన మహనీయుడు- కలెక్టర్ రాజర్షి షా, ఎమ్మెల్యే పాయల్ శంకర్**



ఆదిలాబాద్, ఏప్రిల్ 30 (ప్రభాత సమాచారం)
కుల వివక్షతను రూపుమాపడం కోసం కృషి చేసిన మహనీయుడు మహాత్మ బసవేశ్వరుడని, ఆ మహనీయుని బాటలో ప్రతి ఒక్కరు నడవాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఎమ్మెల్యే పాయల్ శంకర్ పేర్కొన్నారు. విశ్వ గురువు, సంఘ సంస్కర్త, మహాత్మ బసవేశ్వర మహారాజ్ 892వ జయంతి వేడుకల్లో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆదిలాబాద్‌లో బుధవారం అధికారికంగా నిర్వ హించిన కార్యక్రమంలో మహాత్మ బసవేశ్వరుని విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహిం చి, పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా కలెక్టర్, ఎమ్మెల్యే మాట్లాడుతూ... దుర్భరమై న జీవితాలు గడుపుతున్న ప్రజల బతుకుల్లో వెలుగులు నింపేందుకు సమాజంలో వివక్షతను రూపుమాపేందుకు కృషి చేసిన మహ నీయుడు బసవేశ్వర అని అన్నారు. ఆ మహనీయుని స్ఫూర్తితో సమాజంలో మా ర్పు కోసం ప్రతి పౌరుడు పాటుపడాలన్నారు. సమాజంలో మూఢాచారాలను పారద్రోలి, కులరహిత సమాజ నిర్మాణం కోసం పాటుపడ్డారని గుర్తు చేశారు. కార్యక్రమంలో బీసీ సం ఘాల నాయకులు, లింగాయత్ సభ్యులు పాల్గొన్నారు.




## బసవేశ్వరుని మార్గం ఆచరణీయం



నిర్మల్, ఏప్రిల్ 30 (ప్రభాత సమాచారం)
మహాత్మా బసవేశ్వరుని మార్గం ఆచరణీయమని నిర్మల్ ఎమ్మెల్యే బీజేపీ నేత మహేశ్వర్ రెడ్డి అన్నారు. బుధవారం నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మహాత్మ బసవేశ్వర జయంతి వేడుకలను జరుపుకున్నారు. బసవేశ్వరుని విగ్రహానికి పూలమాల వేసి 12 శతాబ్దంలో బసవేశ్వర హైందవ జాతి వ్యతిరేకంగా కుల సామాజిక వ్యవస్థలను మార్చేందుకు లింగయ్య ధర్మాన్ని స్థాపించి సమాజ చైతన్యం కోసం పాటుపడ్డారని తెలిపారు. ఈ కార్యక్రమం పార్టీ నాయకులు అమృత్ రావు వీరేష్ కార్తీక్ సాయి తదితరులు పాల్గొన్నారు.

## ఆలయాల అభివృద్ధికి కృషి



నిర్మల్, ఏప్రిల్ 30 (ప్రభాత సమాచారం)
నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించి ఆలయాల అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని నిర్మల్ ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి అన్నారు. బుధవారం నిర్మల్ మండలంలోని ఎల్లపల్లి గ్రామంలో విగ్రహ ప్రతిష్టాపనతో పాటు మేడిపల్లి గ్రామంలో వరి జొన్నల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు గ్రామస్తులు స్వాగతం పలికి సన్మానం చేశారు. ఆయా గ్రామాల్లో ఇతర అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలిపిన నందిగాం రైతు



ముథోల్, ఏప్రిల్ 30 (ప్రభాత సమాచారం)
తానూర్ మండలం నందిగాం రైతు పీరాజీ తన కోడుకు సంజయ్ పేరిట గిఫ్ట్ కింద భైంసా రిజిస్ట్రేషన్ కార్యాలయంలో 2ఎకరాల భూమిని చేశారు. పెండింగ్ మ్యూటేషన్ కోసం మీసేవా ద్వారా దరఖాస్తు చేసుకోగా పట్టా అమలు కాలేదు. తానూర్‌లో నిర్వహించిన భూభారతి అవగాహన సదస్సులో నందిగాం మాజీ సర్పంచ్ కలెక్టర్ అభిలాష్ అభినవ్ దృష్టికి తీసుకెళ్లారు. భూభారతి ద్వారా రైతు పేరిట పట్టా అమలు చేసి అందించడంతో కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## విద్యుత్ షాక్‌తో మేక మృతి

జన్నారం, ఏప్రిల్ 30 (ప్రభాత సమాచారం)
మండలంలోని కొత్తూరుపల్లె గ్రామానికి చెందిన శ్రీనివాస్‌కు చెందిన మేక విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ వద్ద షాకు గురై అక్కడికక్కడే మృతి చెందింది. మృతి చెందిన మేక విలువ రూ. 14వేలు ఉంటుందన్నారు. అధికారులు స్పందించి న్యాయం చేయాలన్నారు.

## టెన్త్ విద్యార్థులకు కలెక్టర్ అభినందన




నిర్మల్, ఏప్రిల్ 30 (ప్రభాత సమాచారం)
పదవ తరగతి ఫలితాల్లో ఉత్తీర్ణులైన విద్యార్థులకు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ శుభాకాంక్షలు తెలిపారు. రాత్రింబవళ్లు కష్టపడి చదివి విజయాన్ని సాధించిన విద్యార్థులు, వారిని ప్రోత్సహించిన ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు అభినందనలు తెలిపారు. బుధవారం విడుదలైన ఫలితాల్లో నిర్మల్ జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు ఉత్తీర్ణత సాధించడంతో కలెక్టర్ స్పందిస్తూ, ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తూ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించండి" అని ఆకాంక్షించారు. అనుత్తీర్ణులైన విద్యార్థులు అధైర్యపడవద్దని, తప్పుల నుంచి పాఠాలు నేర్చుకుంటూ విజయం వైపు ప్రయాణం కొనసాగించాలని కలెక్టర్ సూచించారు.

## గుస్సాడీ టోపితో కలెక్టర్‌కు సన్మానం

ఆదిలాబాద్, ఏప్రిల్ 30 (ప్రభాత సమాచారం)
ఇటీవల ప్రధాని మోదీ చేతుల మీదుగా ప్రజాస్వామ్య సుపరిపాలన పురస్కారం అందుకున్న జిల్లా కలెక్టర్ రాజర్షిషాను కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ పార్లమెంట్ ఇన్‌చార్జీ ఆత్రం సుగుణ సన్మానించారు. బుధవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి గుస్సాడి టోపీని బహూకరించి, సత్కరించారు. జిల్లా ఖ్యాతి దేశమంతా వ్యాప్తి చెందేలా కృషిచేశారని కలెక్టర్ పనితీరును కొనియాడారు. ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.



## కాంగ్రెస్‌లో భారీగా చేరికలు



కాగజ్‌నగర్, ఏప్రిల్ 30 (ప్రభాత సమాచారం)
బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు జరుగుతున్నాయి. బుధవారం కాగజ్‌నగర్‌లోని ఎమ్మెల్సీ నివాసంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు ఆవుల రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో పలువురు నాయకులు ఎమ్మెల్సీ దండే విఠల్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్సీ పార్టీ కండువా కప్పి సాదరగా ఆహ్వానించారు. ఎమ్మెల్సీ ఆధ్వర్యంలో నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తామని వారు అన్నారు.

## మహనీయుడు బసవేశ్వరుడు

ఆదిలాబాద్, ఏప్రిల్ 30 (ప్రభాత సమాచారం)
సమాజంలో వివక్షతను రూపుమాపేందుకు కృషి చేసిన మహనీయుడు బసవేశ్వర అని తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి అన్నారు. బుధవారం మహాత్మా బసవేశ్వర జయంతి సందర్భంగా ఆదిలాబాద్ లోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మహనీయుని స్ఫూర్తితో సమాజంలో మార్పు కోసం ప్రతి పౌరుడు పాటుపడాలన్నారు. నాయకులు చంద్రశేఖర్, నవీన్ రెడ్డి, వెంకటేష్, గోవర్ధన్ రెడ్డి తదితరులున్నారు.



# కలప తరలిస్తున్న వ్యక్తి రిమాండ్



ఆసిఫాబాద్, ఏప్రిల్ 30 (ప్రభాత సమాచారం)
అక్రమ టేకు కలప తరలిస్తున్న వ్యక్తికి 14 రోజుల రిమాండ్ విధిస్తూ ఆసిఫాబాద్ జిల్లా జడ్జి ఎం.వి రమేష్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా తిర్యాని అటవీ క్షేత్ర అధికారి శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం... ఆసిఫాబాద్ మండలంలోని కోసర నుండి ఆసిఫాబాద్ మీదుగా ఐబితాండూర్ కు అక్రమంగా కారులో టేకు కలప తరలిస్తున్న ఐబితాండూర్ కు చెందిన ఏలేశ్వరం తిరుపతిని వెంబడించి తాండూర్ వద్ద పట్టుకున్నారు. నిందితుడిని అదుపులోకి తీసుకొని విచారించగా తనకు ఐబిలో వైభవ్ టింబర్ డిపో ఉన్నట్లు తెలుపడంతో పాటు, తరచు కోసర గ్రామానికి చెందిన అజ్మీర గణపతి వద్ద అక్రమ టేకు కలపను తరలిస్తానని ఒప్పుకున్నట్లు వివరించారు. నిందితున్ని అదుపులోకి తీసుకొని కోర్టులో హాజరు పరచగా జడ్జి రిమాండ్ విధించినట్లు వెల్లడించారు. అయితే అజ్మీర గణపతి పరారీలో ఉన్నట్లు వెల్లడించారు. కారులో 17 దుంగలు దొరకగా పట్టుబడిన కలప విలువ 46,665 రూపాయలుగా ఉందన్నారు. అక్రమంగా కలప తరలిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ దాడిలో డిప్యూటీ రేంజ్ అధికారి ఇక్బాల్ మోహినోద్దీన్, సెక్షన్ అధికారులు విజయప్రకాష్, మహేందర్, బీట్ అధికారులున్నారు.

## కేజీబీవీ సమ్మర్‌క్యాంప్ విజయవంతం చేయాలి

మంచిర్యాల, ఏప్రిల్ 30 (ప్రభాత సమాచారం)
కేజీబీవీ సమ్మర్ క్యాంప్‌ను విజయవంతం చేయాలని డీఈవో యాదయ్య అన్నారు. బుధవారం ఆయన సమావేశంలో మాట్లాడుతూ ఈనెల 3 నుంచి కేజీబీవీ విద్యార్థు లకు జరిగే సమ్మర్ క్యాంప్‌ను విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. సమ్మర్‌క్యాంప్‌ను కస్తూర్బా బాలికల విద్యాలయం నస్పూర్‌లో నిర్వహిస్తామన్నారు. ప్రతి కేజీబీవీ నుంచి విద్యార్థులను క్యాంప్‌కు పంపాలని స మ్మర్ క్యాంప్‌తో విద్యార్థులకు పెయింటింగ్, డ్యాన్స్, స్పోకెన్ ఇంగ్లీషు, స్పీడ్ మ్యాథమెటిక్స్, కంప్యూటర్‌లో మెళకువలు, ఆటలు, యోగాలో ప్రత్యేక శిక్షణ ఇస్తామన్నారు. డీఈవోతో పాటు సెక్టోరియల్ అధికారులు యశోధర, చౌదరి సత్యనారాయణమూర్తి, స్పెషల్ ఆఫీసర్లు పాల్గొన్నారు.



# భూభారతి సదస్సులు విజయవంతం

## ముగిసిన అవగాహనా సదస్సులు - పాల్గొన్న కలెక్టర్ రాజర్షి షా, ఎమ్మెల్యే పాయల్ శంకర్



**ఆదిలాబాద్, ఏప్రిల్ 30 (ప్రభాత సమాచారం)**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి నూతన ఆర్ఎఆర్ చట్టం-2025 అవగాహనా సదస్సులు ఆదిలాబాద్ జిల్లాలో విజయవంతమయ్యాయి. బుధవారం చివరి రోజూ ఆదిలాబాద్ జిల్లా బేల, జైనథ్ మండల కేంద్రంలో నిర్వహించగా ఈ సదస్సులకు ఆదిలా బాద్ కలెక్టర్ రాజార్షి షా, అదనపు కలెక్టర్ శ్యామల దేవి, ఇతర రెవెన్యూ అధికారులు, ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్ ఇతర నాయకులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే పాయలు శంకర్తో కలిసి కలెక్టర్ బేల చేనేత మండలాల్లో భూభారతి చట్టం అవగాహన సదస్సులో జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఏళ్లుగా భూ సమస్యలతో సతమతమవుతున్న బాధిత రైతులకు ప్రజలకు భూభారతి చట్టం ద్వారా అవి పరిష్కారం అవుతాయని తెలిపారు. ప్రభుత్వం భూ భారతి నూతన ఆర్ఆర్ చట్టం-2025 ఏప్రిల్ 14 న ప్రారంభించిందని, ఈ చట్టంలోని అంశాల ద్వారా రైతు భూ సమస్యలకు పరిష్కారం లభిస్తుందని, ఈ చట్టం పై ప్రతి రైతు అవగాహన కలిగి ఉండాలని సూచించారు. రైతులకు మేలు చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం భూదార్ చట్టాన్ని రూపొందించిందని, ధరణి, భూ భారతికి మధ్య ఉన్న వ్యత్యాసాలను కలెక్టర్ వివరించారు. గతంలో ఏ చిన్నపొరపాటు దొర్లిన సవరించే అవకాశం లేకుండా ఉండేదని గుర్తు చేశారు. ఇప్పుడు అలాంటి ఇబ్బందులు దూరం కానున్నాయని పేర్కొన్నారు. ఏదైనా భూమి రిజిస్ట్రేషన్ చేసినప్పుడు హద్దులతో కూడిన పట్టా పాసుబుక్ తో పాటు ఇస్తారని, తద్వారా హెచ్చుత గ్గల సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని తెలిపారు. అతిత్వరలో పెండింగ్ లేదా సాదా బైనామా దర ఖాస్తులకు పరిష్కారం లభిస్తుందని, తప్పుల సవరణకు ఫిర్యాదు అందిన వెంటనే స్థానిక తహశీల్దార్ 30 రోజులలో విచారణ చేసి నిర్ణయం తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వినోద్ కుమార్, ఏఎంసి ఛైర్మెన్, తహసిల్దార్, మార్కెట్ కమిటీ చైర్మెన్ అశోక్ రెడ్డి, టెంపుల్ ఛైర్మెన్ రూపేష్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.





## తెలంగాణ బార్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడికి సన్మానం

**నిర్మల్, ఏప్రిల్ 30 (ప్రభాత సమాచారం)**
తెలంగాణ బార్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సునీల్ గౌడ్ బుధవారం నిర్మల్‌కు రావడంతో నిర్మల్ బార్ అసోసియేషన్ సభ్యులు ఆయనను ఘనంగా సన్మానించారు. న్యాయవాదులు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. కార్యక్రమంలో న్యాయవాదులు గంగాధర్, నర్సారెడ్డి, నరేందర్, రమణ, లింగ గౌడ్, రమణారావు తదితరులున్నారు.

## టెన్త్ పరీక్షల్లో 582 మార్కులతో టాపర్‌గా భవిత

**నిర్మల్, ఏప్రిల్ 30 (ప్రభాత సమాచారం)**
నిర్మల్ జిల్లా బైంసా పట్టణంలోని నారాయణ కాన్సెప్ట్ స్కూల్లో చదువుతున్న ఎర్రవార్ భవితకు పదవ తరగతిలో 600 మార్కులకు గాను 582 మార్కులు సాధించి స్కూల్ టాపర్గా నిలిచింది. స్కూల్ యజమాన్యం భవితను సత్కరించారు. భవిత చిన్నతనం నుండే చదువుపై మక్కువతో ప్రతి క్లాసులో టాపర్‌గా నిలిస్తు ఇప్పుడు స్కూల్ టాపర్‌గా నిలిచింది.

# అగ్ని ప్రమాదంలో జొన్న పంట దగ్ధం

**బజార్‌హత్నూర్, ఏప్రిల్ 30 (ప్రభాత సమాచారం)**
మండలంలోని దేగామ గ్రామ శివారులో దాదాపు 14 ఎకరాలోని జొన్న పంట పొలాల్లో అగ్ని ప్రమాదం సంభవించింది. 8 మంది రైతుల పొలంలోని జొన్న పంటకు బుధవారం అకస్మాత్తుగా అగ్ని ప్రమాదం జరిగి నిప్పు అంటుకోవడంతో పంట పూర్తి గా కాలి బూడిదయ్యింది. ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ బోథ్ నియోజకవర్గ ఇంచార్జీ ఆడే గజేందర్ దగ్ధమైన జొన్న పంటను పరిశీలించారు. ప్రమాదానికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. వెంటనే రెవెన్యూ అధికారులతో మాట్లాడి సంఘటన స్థలానికి పిలిచి పంట వివరాలను నమోదు చేయించారు. రైతుల సమక్షంలో జిల్లా కలెక్టర్ తో ఫోన్ లో మాట్లాడిన ఆడే గజేందర్ రైతులకు ప్రభుత్వం తరపున న్యాయం చేసే విధంగా చూస్తానని భరోసా కల్పించారు. అదే విధంగా జిల్లా ఇంచార్జి మంత్రి సీతక్క దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జల్కే పాండురం రంగ్, పలువురు నాయకులు ఉన్నారు.



# కేంద్ర ప్రభుత్వ కేబినెట్ నిర్ణయంపై హర్షం



**నిర్మల్, ఏప్రిల్ 30 (ప్రభాత సమాచారం)**
కేంద్రంలో అధికారంలో ఉన్న ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా కులగణన చేపట్టడానికి కేబినెట్ తీర్మానం చేయడంపై హర్షం వ్యక్తం చేస్తున్నట్టు జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు అనుముల భాస్కర్ తెలిపారు. బీసీల రిజర్వేషన్లను పెంచాలని ఆయా రాష్ట్రాలు కేంద్రం ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తున్నాయి బీసీల జనాభా జరిగినప్పటికీ రిజర్వేషన్లను అన్యాయం జరుగుతుందని బీసీ సంఘాల ఆధ్వర్యంలో ఎన్నోసార్లు ప్రభుత్వాలకు విన్నవించడం జరిగిందన్నారు. ఏప్రిల్ 2న ఢిల్లీలో దేశంలోని అన్ని రాష్ట్రాల్లో కులగణన చేపట్టాలని ధర్నా చేయడం జరిగిందని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో బీసీలకు మేలు జరుగుతుందన్నారు.



## 10వ తరగతి ఫలితాల్లో ఆదర్శ పాఠశాల విద్యార్థుల హవా

**నార్నూర్, ఏప్రిల్ 30 (ప్రభాత సమాచారం)**
నార్నూర్ మండలంలోని ఆదర్శ పాఠశాల విద్యార్థులు బుధవారం వెలువడిన 10వ తరగతి ఫలితాల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించి విజయ దుధుంభి మ్రోగించారు. మొత్తం విద్యార్థులు 72 కాగా బాలురు 54, బాలికలు 18 మంది ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించి విజయకేతనం ఎగురవేశారు. ఆదర్శ పాఠశాలకు చెందిన విద్యార్థి జి.ఆకాష్ 600మార్కులకు – (548) మార్కులు సాధించి మండల టాపర్ గా నిలిచాడు.రాథోడ్ పవన్ 600మార్కులకు గాను (538) మార్కులు సాధించి రెండవ స్థానంలో నిలిచారు.12మంది విద్యార్థులు 500పైగా మార్కులు సాధించారు.ఈ సందర్భంగా ఆదర్శ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం. ప్రశాంత్ మాట్లాడుతూ.పదవ తరగతిలో పాఠశాల విద్యార్థులు 100శాతం ఉత్తీర్ణత సాధించడంతో పాటు మండల టాపర్గా నిలవడం పాఠశాలకు గర్వకారణమని అన్నారు.ఏజెన్సీ ప్రాంతంలోని నిరుపేద కుటుంబానికి చెందిన విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసిస్తూ...ప్రవేటు పాఠశాలలకు ధీటుగా ఫలితాలను సాధిస్తున్నారని తెలిపారు. కృషి పట్టుదల ఉంటే అనుకున్న లక్ష్యాన్ని సులువుగా సాధించగలమని అన్నారు. విద్యార్థుల విజయం వెనుక ఉపాధ్యాయుల విశేష కృషి ఉందని పేర్కొన్నారు.ప్రిన్సిపాల్ గారితో పాటు ఉపాధ్యాయ బృందం నేడు విడుదలయిన 10 తరగతి ఫలితాల్లో సత్తా చాటిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.

## ఇందిరమ్మ ఇండ్ల కమిటీ చైర్మన్ రాజీనామా

**ముథోల్, ఏప్రిల్ 30 (ప్రభాత సమాచారం)**
పట్టణంలోని నాల్గవ వార్డులో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ వార్డుకమిటీ చైర్మన్ పదవి నుంచి స్వచ్ఛం దంగా తప్పుకుంటున్నట్లు మాజీ కౌన్సిలర్ చందులాల్ పట్టణ మున్సిపల్ కమిషనర్ రాజేష్ కుమార్ కి బుధవారం వినతి పత్రం అందించారు. వ్యక్తిగత కారణాలతో చందూలాల్ ఈ పదవి బాధ్యతలు నిర్వర్తించేందుకు సుముఖంగా లేనని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ ప్రతులను కలెక్టర్, ఆర్డీవో, తహసీల్దార్‌కు అందించారు.

# ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి

**నిర్మల్, ఏప్రిల్ 30 (ప్రభాత సమాచారం)**
యాసంగి సీజన్‌లో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా నిర్వహించాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. బుధవారం హైదరాబాదులో రాష్ట్ర పౌర సరఫరాల శాఖ కమిషనర్ డి.ఎస్.చౌహాన్ తో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, పౌర సరఫరాల అధికారులతో ఆయన వారి ధాన్యం కొనుగోళ్లపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, రాష్ట్రంలో ఈ సంవత్సరం యాసంగి పంట 54 లక్షల 89 వేల ఎకరాల్లో సాగు కాగా, దాదాపు కోటి 37 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం ఉత్పత్తి అంచనా వేశామని తెలిపారు. ప్రభుత్వం ద్వారా సుమారు 70 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయాల్సి ఉంటుందని వివరించారు. కొనుగోలు ప్రక్రియపై జిల్లా కలెక్టర్లు ప్రత్యక్ష పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో తేమ, తూకం, శుద్ధీకరణ యంత్రాలు, టార్పాలిన్ షీట్లు, గన్ని బస్తాలు లాంటి వసతులు సమృద్ధిగా ఉండేలా చూడాలని ఆదేశించారు. తరుగు పేరిట అదనంగా ధాన్యం తీసుకోవద్దని స్పష్టం చేశారు. ధాన్యం రవాణా కోసం తగినన్ని లారీలు సిద్ధంగా ఉంచాలని, కూలీల కొరత లేకుండా ముందస్తుగా ఏర్పాట్లు చేయాలన్నారు. గోదాముల పర్యవేక్షణ కూడా నిరంతరంగా కొనసాగించాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, జిల్లాలో ఇప్పటికే ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించామని, ఎక్కడా ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకున్నామని తెలిపారు. ప్రతి కేంద్రంలో అవసరమైన యంత్రాలు, సామగ్రి అందుబాటులో ఉంచామని వివరించారు. అదనపు కలెక్టర్‌తో కలిసి పర్యవేక్షణ చేపడతామని, నిర్ణిత సమయంలో ధాన్యం కొనుగోలు పూర్తిచేస్తామని పేర్కొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, భైంసా ఆర్డీవో కోమల్ రెడ్డి, జిల్లా పౌర సరఫరాల మేనేజర్ సుధాకర్, వ్యవసాయ అధికారి అంజి ప్రసాద్, ఏడి మార్కెటింగ్ గజానంద్, అధికారులు పాల్గొన్నారు.



# పదో తరగతి ఫలితాల్లో బాలికలదే పైచేయి

## మెరుగుపడిన ఆదిలాబాద్ జిల్లా - రాష్ట్ర స్థాయిలో 9వ స్థానం - జిల్లాలో 9,767 మంది ఉత్తీర్ణత



**ఆదిలాబాద్, ఏప్రిల్ 30 (ప్రభాత సమాచారం)**
ఆదిలాబాద్ జిల్లాలో పదో తరగతి ఫలి తాల్లో బాలికలదే హవా కొనసాగింది. రాష్ట్ర స్థాయిలో ఆదిలాబాద్ జిల్లా స్థానం ఈ సంవత్సరం మెరుగుపడింది. జిల్లాలో 9,767 మంది ఉత్తీర్ణత సాధించారు. రాష్ట్ర వ్యా ప్తంగా పదో తరగతి పబ్లిక్ పరీక్షల ఫలితాలు బుధవారం విడుదయ్యాయి. ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా 10,050 విద్యార్థులు పరీక్షలు రాయగా 9,767 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. అయితే గత ఏడాది లాగే ఈ ఏడాది కూడా విద్యార్థినులు పదో తరగతి ఫలితాల్లో పైచేయి సా ధించారు. కాగా గత సంవత్సరం ఫలితాలలో ఆదిలాబాద్ జిల్లా రాష్ట్ర స్థాయిలో 17వ స్థానంలో ఉండగా ఈ ఏడాది ఏకంగా ఫలితాల్లో అత్యధికంగా విద్యార్థులు ఉత్తీర్ణత సాధించడంతో తొమ్మిదవ స్థానంకు చేరుకుంది. జిల్లా స్థాయిలో బాలురు 5,058 మంది పరీక్షలు రాయగా 4890 మంది, బాలికలు 4992 మందికి గాను 4877 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించడంతో బాలురు 96.68, బాలికలు 97.70 ఉత్తీర్ణత శాతం నమోదు చేశారు. రాష్ట్రస్థాయిలో 97.18 ఉత్తీర్ణత శాతం సాధించి తొమ్మిదో స్థానానికి చేరుకుంది.



## ఘనంగా బసవేశ్వర జయంతి


**ముథోల్, ఏప్రిల్ 30 (ప్రభాత సమాచారం)**
భైంసా పట్టణంలో విశ్వగురు బసవేశ్వర్ మహారాజ్ జయంతి వేడుకలను బుధవారం వీరశైవ లింగాయత్ భైంసా శాఖ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలోని కట్టా హెూటల్ వద్ద నిర్వహించిన జయంతి వేడుకల్లో కమిటీ సభ్యులు బసవేశ్వరుని చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. వీరశైవ లింగాయత్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మారుతి నాగభూషణం పాండురంగ మాట్లాడుతూ... 11వ శతాబ్దంలోని విశ్వగురు బసవేశ్వర్ సమాజంలోని రుగ్మతలను తొలగించేందుకు ఎన్నో మార్పులు తీసుకురావడం జరిగిందని తెలిపారు. నీతివంతమైన పాలన ఆలయాల్లో అన్నివర్గాల వారికి ప్రవేశం అనే అంశాలతో లింగాయత్ సమాజాన్ని స్థాపించడం జరిగిందని దాన్ని నేటికీ ఆచరించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో లింగాయత్ సమాజ్ సభ్యులు పాల్గొన్నారు.

## అంబలి పంపిణీ ప్రారంభం



**మందమర్రి, ఏప్రిల్ 30 (ప్రభాత సమాచారం)**
మండల కేంద్రంలోని తాహసీల్దార్ కార్యాలయంలో ఉచిత అంబలి పంపిణీ కార్యక్రమాన్ని మండల తహసీల్దార్ సతీష్ కుమార్ ప్రారంభించారు. తహశీల్దార్ కార్యాలయంలో బుదవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అంబలి పంపిణీ ప్రారంభించి ఆయన మాట్లాడారు. ప్రస్తుత వేసవిని దృష్టిలో పెట్టుకొని మండలంలోని సుదూర గ్రామాల నుండి పనుల నిమిత్తం ప్రతి రోజు అనేక మండి తహశీల్దార్ కార్యాలయంకు వస్తున్నారని వేసవి దృష్ట్యా కార్యాలయానికి వచ్చే వారికి తన వంతుగా సేవ చేసేందుకు ముందుకు వచ్చి అంబలి, తాగునీరు పంపిణీ చేపట్టడం జరిగిందన్నారు.

## పది ఫలితాల్లో మైనార్టీ గురుకులం విద్యార్థుల ప్రతిభ



**ఇచ్చోడ, ఏప్రిల్ 30 (ప్రభాత సమాచారం)**
ఇచ్చోడ మండలంలోని తెలంగాణ మైనారిటీ ఎడ్యుకేషనల్ సొసైటీ బుధవారం వెలువడిన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో విజయ దుందుభి మోగించింది. వరుసగా ఐదవ సారి వంద శాతం ఉత్తీర్ణత సాధించి అందరి మన్ననలను పొందుతుంది. ఈ మేరకు ఆ పాఠశాల ప్రిన్సిపల్ యూనిస్ సలీం మాట్లాడుతూ తమ పాఠశాల గత ఐదు సంవత్సరాలుగా వంద శాతం ఉత్తీర్ణతను సాధిస్తూ అందరికీ ఆదర్శప్రాయంగా నిలుస్తుందని ఆనందం వ్యక్తం చేశారు. తమ పాఠశాల విద్యార్థులు అబ్దుల్ సుఫియాన్ 600 మార్కులకు గాను 527, మహమ్మద్ నీయాజుద్దీన్ 600 కు గాను 510, ఎస్ కే. నిహాల్ 600కు గాను 503, ఎస్. శివమణి 600కు గాను 500 మార్కులు సాధించాడు. మారుమూల గ్రామాలు, తండాలకు చెందిన గిరిజన విద్యార్థులు కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా మార్కులు సాధించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.

# జోగు రామన్న.. నోరు అదుపులో పెట్టుకో

## కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ పార్లమెంట్ ఇన్‌చార్జీ ఆత్రం సుగుణ



**ఆదిలాబాద్, ఏప్రిల్ 30 (ప్రభాత సమాచారం)**
తెలంగాణ మంత్రులపై అనవసరంగా నోరు పారేసుకుని విమర్శలు చేసిన మాజీ మంత్రి జోగు రామన్న నోరు అదుపులో పెట్టుకోవాలని, లేదంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవలసి ఉంటుందని కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ పార్లమెంట్ ఇన్చార్జి ఆత్రం సుగుణక్క హెచ్చరించారు. బుధవారం ఆదిలాబాద్ పట్టణంలోని ప్రజాసేవ భవన్‌లో ఆమె మీడియాతో మాట్లాడారు. ఇటీవల ఓ ప్రెస్ మీట్‌లో తెలంగాణ మంత్రులు సీతక్క, పొంగులేటి శ్రీనివాస రెడ్డిలపై అనవసరంగా నోరు పారేసుకున్న మాజీ మంత్రి జోగురామన్నపై ఆగ్రహం వ్యక్తం చేసారు. అటు తన సొంత నియోజకవర్గం ములుగును, ఇటు జిల్లా ఇంచార్జిగా ఆదిలాబాద్ ను రెండు కళ్ళుగా భావించి చూసుకుంటూ, ప్రజల సమస్యల పరిష్కారం కోసం పాటు పడుతున్న సీతక్క గురించి, అలాగే మరో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి గురించి తప్పుగా మాట్లాడిన మా టలను ఆమె ఖండించారు. వాళ్లను చర్చకు రమ్మ నే ముందు నువ్వు మంత్రిగా ఉన్న సమయంలో ఏం చేసావని ప్రశ్నించారు. డబుల్ బెడ్ రూంలు, ఇంటికో ఉద్యోగం హామీ ఎక్కడని నిలదీశారు. కాంగ్రెస్ పార్టీ ప్రజాపాలన చూసి ఓర్వలేక పోతున్నారని మండిపడ్డారు. మాజీ మంత్రి మతిస్థి మితం కోల్పోయి మాట్లాడుతున్నాడని విమర్శించారు. మరో మారు ఇలా మాట్లాడితే ఖబడ్డార్ అని హెచ్చరించారు. సమావేశంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు శ్రీలేఖ, ఐఎన్టియూసి జిల్లా అధ్యక్షులు నర్సింగ్, ఐఎన్టియూసి జిల్లా ఉప అధ్యక్షులు కొండూరి రవి, నాయకులు మొహమ్మద్ రఫీక్, సంజయ్ రెడ్డి, అశోక్,నల్వాల సుమ పాల్గొన్నారు.




## మైనర్లకు వాహనాలు ఇవ్వొద్దు

**నిర్మల్, ఏప్రిల్ 30 (ప్రభాత సమాచారం)**
జిల్లాలో రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా యువకులు చిన్న పిల్లలే మరణిస్తున్నారని తల్లిదండ్రులు వాహనాలను పట్టణంలో మైనర్లకు ఇవ్వవద్దని బైంసా ఎస్పీ అవినాష్ కుమార్ నారిశక్తి పోలీసులు ఆయా గ్రామాల్లో బుధవారం విస్తృతంగా అవగాహన కల్పించారు. జిల్లా ఎస్పీ జానకి షర్మిల ఆదేశాల మేరకు నారి శక్తిలో భాగంగా ఆయా పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రజలకు నేరాల నియంత్రణ, షీ టీం నిర్వహణ, సైబర్ నేరాలు, చైన్ దొంగతనాలు తదితర అంశాలపై అవగాహన కల్పించి పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. కార్యక్రమంలో ఆయా పోలీస్ స్టేషన్‌ల ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

## బసవేశ్వర జీవిత చరిత్ర భావితరాలకు అందించాలి

**ఆసిఫాబాద్, ఏప్రిల్ 30 (ప్రభాత సమాచారం)**
హైందవ మతాన్ని సంస్కరిం చిన బసవేశ్వరుడి చరిత్ర భావితరాలకు అందించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన బసవేశ్వర జయంతి వేడుకలకు జిల్లా అదనపు కలెక్టర్ డేవిడ్‌తో కలిసి హాజరై బసవేశ్వరుడి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడు తూ దేశంలోని కర్ణాటక రాష్ట్రంలో బాగేవాడి గ్రామంలో జన్మించిన బసవేశ్వరుడు 12 వ శతాబ్దంలో హైందవ మతాన్ని సంస్కరించిన వారిలో ప్రముఖుడని తెలిపారు. సమాజంలో కుల వ్యవస్థ, వర్ణ విభేదాలు, లింగ వివక్షతను సమూలంగా వ్యతిరేకించిన అభ్యుదయవాది అని, లింగాయత ధర్మం స్థాపించి వచన సాహిత్యంతో కుల మతాలకు అతీతంగా సమాజాన్ని ఏకం చేశారని అన్నారు. బసవేశ్వరుడు తన వచనాలను సులువుగా ప్రజలకు అర్థమయ్యే రీతిలో బోధించేవారని, ఇలాంటి మహనీయుల చరిత్ర భావితరాలకు అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి సజీవన్, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు అలిబిన్ అహ్మద్, వెనుకబడిన తరగతుల సంఘాల నాయకులు, అధికారులు పాల్గొన్నారు.



# బాల్యవివాహాల నియంత్రణ అందరి బాధ్యత




**ముథోల్, ఏప్రిల్ 30 (ప్రభాత సమాచారం)**
బాల్యవివాహాలను హరికట్టడం ప్రతి ఒక్కరి బాధ్యతని జస్టేట్స్ ఫర్ చిల్డ్రన్స్ విజన్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ, ఎన్జీఓ జిల్లా ప్రాజెక్టు కోఆర్డినే టర్ శరత్ అన్నారు.ఎన్జీఓ డైరెక్టర్ వంగరీ కైలాస్ ఆదేశానుసారం బాల్య వివాహాలపై జిల్లాలోని దేవాలయాలు, మజీదులు, చర్చిలు, కాలనీలు, అంగన్వాడీ కేంద్రాల్లో అవగాహన కార్యక్రమలు నిర్వహిస్తున్న క్రమంలో బుధవారం కుం టాల మండల కేంద్రంలో బాల్య వివాహాలపై అవగాహన కలిగిస్తూ కార్యక్రమాన్ని నిర్వహించి మాట్లాడారు... బాల్య వివాహాలు చేయడమంటే చిన్న పిల్లలపై హత్యచారాలు ప్రోత్సహించడం లాంటిదన్నారు. పూజారులు,ఫాస్టర్లు, ముస్లిం మతపెద్దలు పెళ్లిళ్లు చేసే సమయంలో అమ్మాయి, అబ్బాయి మేజర్లు అయితేనే వివాహాలు జరిపించాలన్నారు. బాల్య వివాహాలను ప్రోత్సహిస్తే రూ. లక్ష జరి మానతో పాటు రెండు సంవత్సరాల జైలు శిక్ష పడుతుందని హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆలయాలు, చర్చిలు మజీద్ లలో చైల్డ్ మ్యారేజ్ ఫ్రీ భారత్ ప్రతిజ్ఞ చేయించామన్నారు.

# పదిలో ఫలితాల్లో వెనుకంజ

## 32వ స్థానానికి దిగజారిన కుమ్రంభీం ఆసిఫాబాద్ ఉత్తీర్ణత

**ఆసిఫాబాద్, ఏప్రిల్ 30 (ప్రభాత సమాచారం)**
టెన్త్ ఫలితాల్లో కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా ఈ ఏడాది వెనకంజలో నిలిచింది. గత ఏడాదితో పోలిస్తే ఒక స్థానం కిందకి దిగజారింది. గత ఏడాది 31వ స్థాయిలో నిలిచిన జిల్లా ఈసారి 32వ స్థానంలో నిలిచింది. జిల్లాలో మొత్తం 6,480 మంది పరీక్షలు రాయగా 5,654 మంది పాసయ్యారు. 3,035 మంది బాలురులు పరీక్షలు రాయగా 2,539 మంది పాస్ అయ్యారు. 3,445 మంది బాలికలు పరీక్షలు రాయగా 3,115 మంది పాసయ్యారు. జిల్లాలో 87.25 శాతం ఉత్తీర్ణత శాతం నమోదైంది. ఇదిలా ఉండగా పదో తరగతి ఫలితాల్లో జిల్లా కేంద్రంలో పీవీటీజీ పాఠశాల, మహాత్మ జ్యోతి బాపూలే బాలికల గురుకుల పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. పిటిజిలో 56 విద్యార్థు లు పరీక్ష రాయగా 51 మంది పాస్ అయ్యారు. 90 శాతం విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. అత్యధికంగా ఈ.విష్ణువర్ధన్ 519 మార్కు లు సాధించారు. ఎంజెపి బాలికల పాఠశాల లో 69 మంది పరీక్షలు రాయగా 68 మంది ఉత్తీర్ణత సాధించారు.లిఖిత 556 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలువగా ఐశ్వర్య 553 మార్కులు సాధించి ద్వితీయ స్థానంలో నిలవడంతో ప్రిన్సిపాల్ రత్నాబాయి విద్యార్థులను అభినందించారు.

### నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు..

నిషేధిత నకిలీ పత్తి విత్తనాలు విక్రయిస్తే దుకాణాల యజమానులపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ వెంకటేశ్ దోత్రే అన్నారు. అధికారులు, విత్తన విక్రయ డీలర్లతో వానాకాలం సంసిద్ధత, నిషేధిత పత్తి విత్తనాల నియంత్రణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.




# MOVIE TIME

గురువారం । 1 మే । 2025

## సువర్ణమాయలో సవాళ్లు

బెల్లంకొండ సాయిశ్రీనివాస్, అనుపమ పరమేశ్వరన్ జంటగా కౌశిక్ పెగల్లపాటి తెరకెక్కిస్తున్న చిత్రం 'కిష్కింధపురి'. సాహు గారపాటి నిర్మిస్తున్నారు. నెల్లూరు సుదర్శన్, హైపర్ ఆది తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ప్రస్తుతం చిత్రీకరణ దశలో ఉన్న ఈ సినిమా త్వరలో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలోనే మంగళవారం ఈ చిత్ర ఫస్ట్ గ్లింప్స్‌ను విడుదల చేశారు. అందులో నాయకానాయికలిద్దరూ కొంతమంది మిత్రులతో కలిసి సువర్ణమాయ అనే ఓ పాడుబడ్డ భవంతిలోకి అడుగు పెట్టడం.. ఈ క్రమంలో అక్కడ ఎదురయ్యే భయానక అనుభవాలు.. ఆ తర్వాత వాళ్లు ఎదుర్కొన్న సవాళ్లను గ్లింప్స్‌లో ఉత్కంఠభరితంగా చూపించారు. ఆఖర్లో "అహం మృత్యువు.." అంటూ బెల్లంకొండ శ్రీనివాస్ దెయ్యం లుక్‌లో కనిపించిన తీరు ఆకర్షణగా నిలిచింది. మొత్తంగా ఈ ప్రచార చిత్రాన్ని తీర్చిదిద్దిన విధానాన్ని బట్టి.. ఇదొక ఆసక్తికర హారర్ మిస్టరీ కథాంశంతో ముస్తాబవుతున్నట్లు అర్థమవుతోంది. ముగింపు దశ చిత్రీకరణలో ఉన్న ఈ సినిమా ఈ ఏడాది ద్వితీయార్థంలో తెరపైకి రానుంది. ఈ చిత్రానికి సంగీతం: సామ్ సిఎస్, ఛాయాగ్రహణం: చిన్మయ్ సలాస్కర్.





## రిస్క్ లేకుండా రిజల్ట్ రాదు..

నాగ చైతన్య, శోభిత ధూళిపాళ పేరెంట్స్ కాబోతున్న వేళ సమంత కామెంట్స్ వైరల్ అవుతున్నాయి. సామ్ లేటెస్ట్ మూవీ 'శుభం' మే 9న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా రిస్క్ తీసుకోకుండా ఆశించిన రిజల్ట్ ఉండదని, 15ఏళ్ల కెరీర్‌లో తాను ఎన్నో సవాళ్లు ఎదుర్కొన్నానంటూ ఎమోషనల్ అయింది. అయితే సమంత కామెంట్స్‌పై కొంతమంది ఫ్యాన్స్ భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. చై, శోభితలు పేరెంట్స్ కాబోతున్న సందర్భంగానే రిస్క్ అంటూ కామెంట్స్ చేసిందంటున్నారు. ఈ మేరకు 'శుభం' ప్రమోషన్స్ ఈవెంట్స్‌లో పాల్గొంటున్న సామ్.. నిర్మాతగా తొలి అడుగు వేయనుంది. సొంత నిర్మాణ సంస్థ ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్ పతాకంపై ఈ సినిమాను నిర్మించింది. అయితే తాను నటిగానే కాకుండా నిర్మాతగా కూడా చాలా విషయాలు నేర్చుకున్నట్లు చెప్పింది. రిస్క్ తీసుకుంటేనే జీవితంలో ముందుకు సాగుతామని, అలా చేయకుండా ఆశించిన ఫలితాన్ని పొందలేమని చెప్పింది. 'నేను చాలా సవాళ్లను ఎదుర్కొన్నా. ఎన్నోసార్లు రిస్క్ తీసుకున్నా. 15ఏళ్ల కెరీర్ అనుభవంతో నిర్మాత అవతారం ఎత్తిన. నాకు మంచి టీమ్ దొరికింది. నటిగా కంటే నిర్మాతకే ఎక్కువ బాధ్యతలుంటాయి. ఈ మూవీ షూటింగ్ టైమ్ లో ఎన్నో అంశాలు తెలుసుకున్నా. ఒకే రకమైన సినిమాలకు పరిమితం కాకుడదని భావిస్తున్నా. ఎన్నో కథలు వినిపిస్తున్నారు.. ఒక మహిళగా గర్వంగా ఉంది. ఎలాంటి చిత్రాలు నచ్చుతాయో వాటినే నిర్మించాలనుకుంటున్నా' అంటూ చెప్పకొచ్చింది. ఇక 'సినిమా బండి' ఫేమ్ ప్రవీణ్ కంద్రేగుల ఈ చిత్రాన్ని తెరకెక్కించగా.. హర్షిత్ రెడ్డి, గవిరెడ్డి శ్రీనివాస్, చరణ్ పేరి, శ్రియ కొంతం, శ్రావణి లక్ష్మి తదితరులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు.



## హిట్ కొట్టకపోతే రష్మికకు దెబ్బే..

ఇటీవల బాలీవుడ్ లో అద్భుతమైన విజయాలను అందుకున్న నటి రష్మిక మందన్నా ప్రస్తుతం కొత్త సవాలును ఎదుర్కొంటోంది. 'పుష్ప 2', 'అనిమల్', 'ఛావా' వంటి సినిమాలతో వరుసగా 500 కోట్ల క్లబ్‌లో ఎంట్రీ ఇచ్చిన రష్మిక, బాలీవుడ్‌లో దీపికా పదుకొణె, ఆలియా భట్‌లను కూడా ఓడించినట్టు ట్రేడ్ విశ్లేషకులు పేర్కొన్నారు. కానీ ఈ గ్లోరీస్ జర్నీకి మధ్యలో 'సికందర్' రూపంలో ఓ పెద్ద బ్రేక్ తగిలింది.సల్మాన్ ఖాన్ సరసన నటించిన 'సికందర్' సినిమా కథాపరంగా విఫలమైంది. కంటెంట్‌లో పస లేకపోవడం, రష్మిక పాత్ర రెగ్యులర్ ట్రాక్ లో ఉండటంతో విమర్శలు వెల్లువెత్తాయి. ట్రోలింగ్‌ను ఎదుర్కోవడం రష్మికకు పెద్ద షాక్‌గా మారింది. ఇక ఈ కామెంట్స్‌ను దాటి మళ్లీ రష్మిక సత్తా చూపించాలంటే మరో సాలిడ్ హిట్ అందుకోవాల్సిన అవసరం ఉంది. ఇక ఇప్పుడు హోప్స్ అన్నీ 'థామ' మీదే ఉన్నాయి.మాడాక్ ఫిలింస్ నిర్మిస్తున్న ఈ హారర్ కామెడీ ప్రాజెక్ట్‌లో రష్మిక, ఆయుష్మాన్ ఖురానా జోడీగా నటిస్తున్నారు. ప్రస్తుతం ఊటీ కొండల్లో షూటింగ్ జరుగుతోంది. హారర్ ఎలిమెంట్స్ మిక్స్ తో ఉన్న కామెడీ ట్రాక్‌తో మాడాక్ సంస్థకు మంచి ట్రాక్ రికార్డు ఉంది. ఈ ప్రొడక్షన్ లో వచ్చిన స్త్రీ సీరీస్, బెడియా, ముంజ్యా సినిమాలు వందల కోట్లు రాబట్టాయి. ముఖ్యంగా స్త్రీ 2 800 కోట్లు రాబట్టింది.ఇక దీపావళి సీజన్‌లో, అక్టోబర్ 19న విడుదల కాబోతున్న ఈ సినిమా రష్మికకు కీలక పరీక్షగా మారనుంది. సికందర్ ఫెయిల్యూర్ తరువాత ఆమెను తిరిగి స్టార్ రేసులో నిలబెట్టే అవకాశం ఇది. అదే సమయంలో బాలీవుడ్ ప్రేక్షకుల్లో కొత్తగా యూత్ ఫేవరైట్‌గా నిలబడేందుకు రష్మికకి ఇది మంచి ఛాన్స్. 'థామ' లో ఆమె పాత్రను బలంగా రాసారని, స్క్రీన్ టైమ్ కూడా మెరుగుగా ఉంటుందని సమాచారం.

# ఆదిలాబాద్‌లో ఆపరేషన్ ఛబుత్ర అమలు

## అర్ధరాత్రి అనవసరంగా తిరిగితే చర్యలు తప్పవు - జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్



**ఆదిలాబాద్, ఏప్రిల్ 30 (ప్రభాత సమాచారం)**
ఆదిలాబాద్ జిల్లాలో ఆపరేషన్ చబుత్రను అమలు చేస్తామని అర్ధరాత్రి జిల్లా వ్యాప్తంగా ముఖ్యంగా పట్టణాలలో అనవసరంగా, అకారణంగా తిరిగే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడతాయని ఆదిలాబాద్ ఎస్పీ అఖిల్ మహాజన్ హెచ్చరించారు. ఆదిలాబాద్ పట్టణంలో గత రాత్రి ఆపరేషన్ ఛబుత్ర నిర్వహించినట్లు తెలిపారు. గత రాత్రి ఆదిలాబాద్ పట్టణంలో 11:30 గంటల తర్వాత ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి నేతృత్వంలో ఆకస్మి కంగా తనిఖీలు నిర్వహించగా యువత, ప్రజలు పెద్ద ఎత్తున అకారణంగా అనవసరంగా సంచరిస్తున్న 100 మందిని ఆదిలాబాద్ ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్ కు తరలించి బుధవారం కౌన్సిలింగ్ ఇచ్చారు. అనంతరం యువతను వారి తల్లిదండ్రులకు అప్పగించారు. ఇలా ఆదిలాబాద్ పట్టణంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం జరుగుతుం దని,పదేపదే అకారణంగా సంచరిస్తు పట్టుబడిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. అకారణంగా ఎవరైనా రోడ్లపై, గద్దలపై, హోటళ్ల ముందు భాగంలో, ప్రధాన కూడళ్ల వద్ద వారి వారి వీధులలో అనవ సరంగా కూర్చోకుండా తల్లిదండ్రులు చూడాలని కోరారు. ఆదిలాబాద్ పట్టణ వ్యాపార సమూహాలు 10:30 గంటలకు మూసి వేయబడతాయని, తదుపరి 11 గంటల వరకు ఇళ్లకు చేరుకుని కుటుంబంతో, బంధుమిత్రులతో, స్నేహితులతో ఇంటి వద్ద గడపాలని, అనవసరంగా బయట తిరగకుం డా ఉండాలని అన్నారు. ఈ ఆపరేషన్లో ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి తో పాటు పట్టణ సీఐలు డి సునీల్ కుమార్, సిహెచ్ కరుణాకర్, రూరల్ సిఐ పనిధర్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, డి వెంకటి, టి మురళి, బి శ్రీపాల్, ఎం చంద్రశేఖర్ తదిత రులు ఉన్నారు.





## సదర్‌మార్ట్ బ్యారేజ్ నుండి నీటిని విడుదల చేయండి

**ఖానాపూర్, ఏప్రిల్ 30 (ప్రభాత సమాచారం)**
ఖానాపూర్ నియోజకవర్గంలోని కడెం ఖానాపూర్ మండలాలకు సాగునీరు అందించే సదర్‌మార్ట్ బ్యారేజ్ నుండి నీటిని విడుదల చేయాలని కోరుతూ బిజెపి జిల్లా పార్టీ అధ్యక్షులు రితీష్ రాథోడ్ బుధవారం నీటి పారుదల శాఖ అధికారులకు వినతిపత్రం అందించారు. యాసంగిలో సదర్ మార్ట్ ఆయకట్టు కింద వరి పంటలు సాగు చేసుకున్న రైతులకు ప్రస్తుతం నీటి కొరత కారణంగా పంటలు ఎండిపోతున్నాయని అధికారులు వెంటనే నీటి విడుదలకు ఆదేశాలు ఇవ్వాలని హైదరాబాద్ నీటిపారుదల శాఖ అధికారులకు వినతి పత్రాన్ని అందించినట్లు ఆయన తెలిపారు.

## మెరిసిన మోడల్ స్కూల్ విద్యార్థులు

**మంచిర్యాల, ఏప్రిల్ 30 (ప్రభాత సమాచారం)**
పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో మంచిర్యాల మోడల్ స్కూల్ విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరిచి ప్రైవేటుకు దీటుగా నిలిచారు. మంచిర్యాల పట్టణంలోని రాజీవ్ నగర్ మోడల్ స్కూల్ విద్యార్థులు పది వార్షిక పరీక్ష ఫలితాలలో 600 మార్కులకు నల్ల చరణ్ 571 మార్కులు, దుర్గం నక్షత్ర 566 మార్కులు, కోడూరి ఆరాధ్య 563 మార్గో సాధించి కార్పొరేట్ పాఠశాలకు దీటుగా రాణించారు.

## అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి

**ఆసిఫాబాద్, ఏప్రిల్ 30 (ప్రభాత సమాచారం)**
అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతీ ఒక్కరం కృషి చేయాలని ఎమ్మెల్యే కోవ లక్ష్మీ అన్నారు. బుధవారం మండలంలోని గుండి గ్రామంలో ఎమ్మెల్సీ దండే విఠల్, డీసీసీ అధ్యక్షుడు విశ్వ ప్రసాద్, మాజీ జెడ్పీటీసీ అరిగేల నాగేశ్వర్ రావులతో కలిసి అంబేద్కర్ విగ్రహాన్ని ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రత్నా అంబేద్కర్ చూపిన అడుగు జాడలలో నడవాలని యువకులు మహనీయులను ఆదర్శంగా తీసుకుని దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని సూచించారు. అనంతరం భీం సైనిక్ సభ్యులు ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో ఛైర్మెన్ అలి



బిన్ అహ్మద్, మాజీ సర్పంచ్ జబరి అరుణ, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు జాబరి రవీందర్ నాయకులు పాల్గొన్నారు.

## విశ్వగురు బసవేశ్వరుడి మార్గంలో నడుద్దాం



**మంచిర్యాల, ఏప్రిల్ 30 (ప్రభాత సమాచారం)**
సమాజంలో కుల వ్యవస్థను వ్యతిరేకించి ఆధ్యాత్మికతను ప్రేరేపించిన మహనీయుడు బసవేశ్వరుడు అని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బసవేశ్వరుడి జయంతి వేడుకలకు జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతీలాల్, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి పురుషోత్తం, జిల్లా అధికారులు, కుల సంఘాల ప్రతినిధులతో కలిసి హాజరై విశ్వగురు బసవేశ్వరుని చిత్రపటం వద్ద జ్యోతిని వెలిగించి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 12వ శతాబ్దపు సాధువు, సామాజిక సంస్కర్త, బసవేశ్వరుడు పుట్టినరోజును బసవ జయంతిగా జరుపుకుంటున్నామని, బసవేశ్వరుడు కుల వ్యవస్థను వ్యతిరేకించడమే కాకుండా పనిని ఆరాధించమని, ఏమీ ఆశించకుండా సమాజానికి సేవ చేయాలని తెలపడం జరిగిందని, అనుభవ మంటపం అనే ఆధ్యాత్మిక వేదికను స్థాపించి సమానత్వం, సామాజిక న్యాయం అందరికీ అందేలా కృషి చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, కుల సంఘాల ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## 65 పాఠశాలల్లో 100% ఉత్తీర్ణత

**ఉట్నూర్, ఏప్రిల్ 30 (ప్రభాత సమాచారం)**
ఉట్నూర్ ఐటీడీఏ పరిధిలోని 65 పాఠశాలల్లో ప్రవేశపెట్టిన ఇంగ్లీష్ మీడియంలో 100% ఉత్తీర్ణత సాధించడం జరిగిందని పిఓ కుష్బూ గుప్తా వెల్లడించారు. బుధవారం టెన్త్ పరీక్ష ఫలితాలు వెలువడిన నేపథ్యంలో ఐటిడిఏ విద్యాశాఖ అధికారులు సమావేశం నిర్వహించారు. 65 ఆశ్రమ పాఠశాలలో మొదటిసారిగా ఇంగ్లీష్ మీడియం ప్రవేశపెట్టి 100% ఉత్తీర్ణత సాధించడం జరిగిందని స్పష్టం చేశారు.

## బాల్య వివాహాలు చేస్తే కఠిన చర్యలు

**ఆసిఫాబాద్, ఏప్రిల్ 30 (ప్రభాత సమాచారం)**
బాల్య వివాహాలు చేస్తే కఠిన చర్యలు తప్పవని బాలల సంరక్షణ అధికారి బూర్ల మహేష్ హెచ్చరించారు. బుధవారం రెబ్బెన మండలం నార్ల పూర్ గ్రామంలో మైనర్ బాలికకు వివాహం జరుగుతున్నట్లు వచ్చిన సమాచారం మేరకు అదనపు కలెక్టర్ దీపక్ తివారి ఆదేశాల మేరకు బాలల సంరక్షణ శాఖ ఆధ్వర్యంలో వివాహాన్ని అడ్డుకొని కుటుంబ సభ్యులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా డీసీపీఓ మహేష్ మాట్లాడితే జిల్లాలో బాల్య వివాహాల నిర్మూలనకు సహకరించాలని కోరారు. బాల్య వివాహాల నిషేధ చట్టం 2006 ప్రకారం రూ.లక్ష జరిమానాతో పాటు రెండు సంవత్సరాల నాన్ బెయిలేబుల్ శిక్ష విధించడం జరుగుతుందని తెలిపారు. బాల్య వివాహాలను ప్రోత్సహించడం కూడా నేరమని పేర్కొన్నారు.అమ్మాయిని సఖి కేంద్రానికి తరలించినట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో చైల్ హెల్ప్ లైన్ సూపర్వైజర్ ఝాన్సీ రాణి, సిబ్బంది పాల్గొన్నారు.

# నిర్దేశించిన లక్ష్యాలలో ఏరియాలో 70శాతం బొగ్గు ఉత్పత్తి

## ఏరియా సింగరేణి జిఎం దేవేందర్



**మందమర్రి, ఏప్రిల్ 30 (ప్రభాత సమాచారం)**
ఏరియాలో ఏప్రిల్ మాసానికి గాను నిర్దేశించిన లక్ష్యాలలో 70శాతం బొగ్గు ఉత్పత్తి సాధ్యమైందని ఏరియా సింగరేణి జనరల్ మేనేజర్ దేవేందర్ తెలిపారు. జీఎం కార్యాలయం లోని కాన్ఫరెన్స్ హాల్లో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏరియాలో ఏప్రిల్ మాసానికి గాను 2.22 లక్షల టన్నులకు గాను 1.55 లక్షల టన్నులు బొగ్గు ఉత్పత్తి సాధించడం జరిగిందన్నారు. కేకే 5 గనిలో 16000 వేల టన్నులకు గాను 16765 టన్నులు, కాసిపేట గనిలో 19000 టన్నులకు గాను 12248 టన్నులు, కాసిపేట-2 గనిలో 16500 టన్నులకు గాను 12442 టన్నులు, శాంతి ఖనిలో 10 వేల టన్నులకు గాను 1403 టన్నులు, కేకే ఓసిపిలో 1 లక్ష 60 వేల టన్ను లకు గాను 112418 టన్నులు సాధించడం జరిగిందన్నా రు. ఏరియాలోని కేకే 5 గనిలో 100 శాతం బొగ్గు ఉత్పత్తి సాధ్యమైందని మిగతా గనుల్లో బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను అధిగమించేందుకు తగిన ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని అన్నారు. కార్మికులు, సూపర్వైజర్లు అధికారుల సమష్టి కృషితో బొగ్గు ఉత్పత్తి పెంచేందుకు కృషి చేస్తున్నామన్నారు. సమావేశంలో ఏరియా ఎస్ఓటు జిఎం విజయ ప్రసాద్, పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాం సుందర్, ఏరియా ఇంజనీర్ ఈఅండ్ఎం, వెంకట రమణ, డీజీఎం ఐఈడి రాజన్న, ప్రసాద్ పాల్గొన్నారు.

## గిరిజన ఆశ్రమ పాఠశాలలో 98.02 శాతం ఉత్తీర్ణత

**నిర్మల్, ఏప్రిల్ 30 (ప్రభాత సమాచారం)**



జిల్లాలో గిరిజన సంక్షేమ శాఖ ద్వారా నిర్వహించబడుతున్న గిరిజన ఆశ్రమ గురుకుల పాఠశాలలో పదో తరగతి ఫలితాలు 98.01శాతం ఉత్తీర్ణత సాధించినట్లు గిరి జన సంక్షేమ శాఖ అధికారి ఐటీడీఏ ఇన్‌చార్జీ డిప్యూటీ డైరెక్టర్ జాదవ్ అంబాజీ నాయక్ తెలిపారు. నిర్మల్ జిల్లాలో మొత్తం 17 ఆశ్రమ పాఠశాల ఉండగా ఈ విద్యా సంవత్సరం 421 మంది విద్యార్థులు పరీక్షలు రా యగా 413 మంది ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. పదవ తరగతి ఫలితాలు సమిష్టి కృషితోనే సాధ్యమైందని ఇదే స్ఫూర్తితో వచ్చే సంవత్సరం వంద శాతం ఫలితాలు సాధించే విధంగా కృషి చేస్తామన్నారు.